నమస్తే తెలంగాణ

ఆదిలాబాద్ - నిర్మల్

10 | నిజామాబాద్ మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | ADILABAD NIRMAL

ఆదిలాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకుంటున్న మాజీ మంత్రి జోగు రామన్న, నాయకులు



బైంసాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రమాదేవి





నేరడిగొండలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు

# పండుగలా..

## ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటిన కేసీఆర్ బర్త్ డే వేడుకలు

- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, అన్నదానాలు
- వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఆలయాల్లో పూజలు.. దర్గాల్లో ప్రార్థనలు.. పండ్ల పంపిణీ..
- ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో 708 మంది రక్తదానం
- కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్/నిర్మల్, ఫిబ్రవరి 17(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా పండుగలా నిర్వహించారు. శతమానం భవతి, వెయ్యేళ్లు వర్ధిల్లు అంటూ నినాదాలు చేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన పోరాటం, సాధించుకున్న స్వరాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నిండు నూరేండ్లు జీవించాలని, మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వాడవాడన బర్త్ డే వేడుకలను జరుపుకున్నారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఇంట్లో కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు పాల్గొన్నారు. నస్పూర్‌లో టీబీజీకేఎస్ నాయకులు మొక్కలు నాటారు. దండేపల్లి, జన్నారం మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజారమేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేశారు. శివాలయంలో ప్రత్యేక పూజలు, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నూర్ బస్టాండ్‌లో అన్నదానం చేశారు. మందమర్రి, జైపూర్, రామకృష్ణాపూర్‌లో వేడుకలు జరిగాయి. బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్థానిక కొదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు.

బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ మండలంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వయంగా రక్తదానం చేయగా, 708 మంది బీఆర్ఎస్ నాయకులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జోగు రామన్న పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి, శివాలయంలో అన్నదానం చేశారు. జైనథ్ మండల కేంద్రంలో మొక్కలు నాటారు.

నిర్మల్ జిల్లా కేంద్రంలో పార్టీ ఇన్‌ఛార్జి రాంకిషన్‌రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఖానాపూర్‌లోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ మొక్కలు నాటారు. భైంసాలో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకులు రమాదేవి నివాసంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. భైంసా ఏరియా ఆసుపత్రిలో స్థానిక బీఆర్ఎస్ లీడర్లు పండ్లు పంపిణీ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. దాదాపు అన్ని మండల కేంద్రాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.



ఖానాపూర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటుతున్న భూక్యా జాన్సన్ నాయక్

### తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్



తెలంగాణను సాధించిన కేసీఆర్ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన మాట్లాడారు. తమ ప్రాణాలకు లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. రేవంత్‌రెడ్డి ప్రజలకు మోసపూరిత హామీలిచ్చారని, 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. నాయకులు మెట్టు ప్రహ్లాద్, అజయ్, నారాయణ, యూనిస్ అక్బానీ, సాజిదుద్దీన్, స్వరూపరాణి, కరుణ, మమత, పరమేశ్వర్, దమ్మపాల్, కొండ గణేశ్, పవన్ నాయక్, పందిరి భూమన్న, దేవిదాస్, అయ్యూబ్, విఠల్ పాల్గొన్నారు.

**- జోగు రామన్న, మాజీ మంత్రి**





రక్తదానం చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు..



రాష్ట్ర ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండలో నిర్వహించిన కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొని రక్తదానం చేయడంతోపాటు నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట ప్రజలను మభ్యపెడుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానుల తరలిరావడం కేసీఆర్‌పై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శమని తెలిపారు.

**- అనిల్ జాదవ్, ఎమ్మెల్యే, బోథ్.**

### తెలంగాణ జాతిపిత కేసీఆర్



తెలంగాణ జాతిపిత కేసీఆర్ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపారు. నాడు రైతుల ఆత్మహత్యలను చూసి చలించిన కేసీఆర్.. వాటిని నివారించేందుకు ప్రతిష్ఠాత్మకంగా రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి పదకొండు విడుతల్లో రూ.75 వేల కోట్లను అందజేసి ఆదుకున్న ఘనత ఆయనకే దక్కింది. కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత కరెంటు ఇవ్వడం వల్లనే రాష్ట్రంలోని రైతులు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించగలిగారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేసి ఆర్థికంగా ఆదుకున్న ఘనత కూడా ఆయనదే. ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది. ఆడ పిల్లల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి ఏడాది దాటినా దాని ఊసేలేదు. అలాగే రూ.4 వేల పింఛన్ ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 15 నెలల్లో 450కి పైగా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయానికి కరెంటు సక్రమంగా ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నది. ప్రజలు మళ్లీ కేసీఆరే రావాలని బలంగా కోరుకుంటున్నరు. ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ నాలుగు కాలాలపాటు చల్లగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం.

**- డాక్టర్ పడకంటి రమాదేవి, ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త**



నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న నియోజకవర్గ సమన్వయకర్త రాంకిషన్‌రెడ్డి

### రైతుబంధువు కేసీఆర్..



రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నమైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరు. రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచి రైతుబంధువుగా కేసీఆర్ నిలిచారు. రాష్ట్ర సాధకుడిగానే కాకుండా పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కింది. రాష్ట్రంలోని అనేక తండాలను పంచాయతీలుగా మార్చి పది శాతం రిజర్వేషన్ పెంచి గిరిజనుల గుండెల్లో నిలిచారు. పోడు భూములకు శాశ్వత పరిష్కారం చూపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పాలకులు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ఇంత త్వరగా ప్రజా వ్యతిరేకత, ఆగ్రహాన్ని మూటగట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కేసీఆరే సీఎం.

**- భూక్యా జాన్సన్ నాయక్, ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి.**

## అధికారులు ప్రజావాణికి హాజరుకావాలి

### సమావేశానికి రాని అధికారులపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, ఫిబ్రవరి 17 : ప్రజావాణికి చాలా మంది అధికారులు తను వచ్చిన తరువాత కూడా రావడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలుంటాయని కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్నారు. కలెక్టర్ హాజరై అర్జీలు స్వీకరిస్తున్నా.. ముఖ్యశాఖల అధికారులు డీఆర్డీవో పీడీ రవీందర్‌రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఏవో రాంరెడ్డికి ఫోన్ చేసి పిలిపించాలన్నారు. తర్వాత గ్రీవెన్స్‌కు వచ్చిన అధికారులు వారికి సంబంధించిన అర్జీలపై కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. అనంతరం అర్జీలదారుల సమస్యలను విన్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. సోమవారం ఫిర్యాదుల విభాగంలో 69 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

#### ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలి

పదో తరగతి ప్రత్యేక తరగతులపై మండల ప్రత్యేకాధికారులు రోజూ పర్యవేక్షించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు మండలాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్ అందించాలన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులపై దృష్టి సారించాలన్నారు. అభ్యాస దీపికలపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జన్‌మన్ యోజన పథకం కింద చేపడుతున్న అంగన్‌వాడీ భవనాలు, కొత్త అంగన్‌వాడీ భవనాలు మంజూరైన వాటి నివేదికలు త్వరగా పంపాలని డీబ్ల్యూవోను ఆదేశించారు.

## దాహం తీరింది..

### సాలేగూడకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

**● 'నమస్తే'కు స్పందన**

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 17 : తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాలేగూడ ఆదివాసులను పీడిస్తున్న నీటి కష్టాలు తీరాయి. 'వేసవికి ముందే.. దా హం కేక..' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించా రు. సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మండల ఏ ఈ భానుకుమార్‌తో పాటు మండల ఎంపీవో జీవన్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పూర్ణలు సాలేగూడ గ్రామాన్ని సందర్శించారు. తాగునీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వేసవి ముగిసే వరకు రోజు ట్యాంకర్ ద్వారా మూడు ట్రిప్పుల తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. తాగునీటి సమస్య రా కుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు.



ట్యాంకర్ ద్వారా నీటిని తీసుకుంటున్న సాలేగూడ ఆదివాసీ మహిళలు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### శోకసంద్రంలో రెండు కుటుంబాలు



అయిటి మహేందర్(ఫైల్)



మెంగ సాయన్న (ఫైల్)

సారంగాపూర్, ఫిబ్రవరి 17 : చించోలి(బి) ఆర్‌ఆర్ గార్డెన్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. ధని గ్రామానికి చెందిన మెంగ సాయన్న(50), అయిటి మహేందర్(45)లు మోటార్ సైకిల్‌పై ఉదయం నిర్మల్ మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ పనులు ముగించుకుని మధ్యాహ్నం సొంత గ్రామమైన ధనికి వస్తున్నారు. చించోలి(బి) గ్రామ సమీపంలో ఉన్న ఆర్‌ఆర్ గార్డెన్ దగ్గరకు రాగానే మోటార్ సైకిల్ అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టుకు ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్ వెనుకభాగంలో కూర్చున్న మెంగ సాయన్న తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మహేందర్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం నిర్మల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సాయంత్రం చనిపోయాడు. ఈ మేరకు ఎస్‌ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు

#### పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం

సాయన్నకు భార్య నీత, కుమారులు సన్నిత్, వినిత్‌లు ఉన్నారు. ఇందులో పెద్ద కుమాడు సన్నిత్‌కు వివాహం కాగా రెండో కుమారుడు విరిత్ వివాహం కాలేదు. బతుకుదెరువు కోసం వినిత్ దుబాయ్‌కి వెళ్లాడు. భార్య నీత ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి దేవాలయానికి మొక్క తీర్చుకోవడం కోసం వెళ్లింది. సాయన్న తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుని కుటుంబాన్ని పోషించేవాడు. పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది.

#### మహేందర్ భార్యపైనే కుటుంబ భారం

మహేందర్‌కు భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వ్యసాయంపైనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తనకున్న భూమిలో పత్తి, కందులు పండిస్తున్నాడు. పెద్దకుమార్తె పెండ్లి చేశాడు. రెండో కుమార్తె, కుమారుడి పెండ్లి కాలేదు. కుమారుడు ఇచ్చోడ గురుకులంలో చదువుతున్నాడు. ఇంటి యాజమాని రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. కుటుంబ భారమంతా ఆయన భార్య సుజాతపై పడింది.